# దురదృష్టవంతుడు

రచన :
శ్రీ అయినాల కనకరత్నాచారి

ఆఫీసు పనిమీద మద్రాసు పోవలసి వచ్చింది. మెయిలుకు టిక్కెట్టు కొనుక్కొని ప్లాట్‌ఫారం మీదికొచ్చాను. బండిరావడానికి యింకో అరగంట పైముంది. హిగిన్ బాదమ్సు బుక్‌స్టాల్లో నచ్చిన పుస్తకమొకటి కొన్నాను, దాన్లో చదువుకోవచ్చునని ఒకసారి పాసెంజర్లను చూస్తూ ప్లాట్‌ఫారం ఆ చివర్నుంచి యీ చివరిదాకా నడిచాను. సిగరెట్లున్నాయో లేవోనని చూశాను. రెండే వున్నాయి. ఒకటి వెలిగించుకొని, యింకో ప్యాకెట్టుకొని జేబులో వేసుకున్నాను.

అంతలో మెయిలు వచ్చి ప్లాట్‌ఫారం ముందు ఆగింది.

ఖాళీగావుండే కంపార్టుమెంటు కోసం వెదికాను. ఒక కంపార్ట్ ఫరవాలేదనిపించి లోపలకు పోయి సూట్‌కేస్ పైన పెట్టి సీట్లో కూర్చున్నాను.

నన్ను గుర్తుపట్టిందేమో యెదుటిసీట్లో వున్నావిడ "హాయ్! శ్రీనూ! ఎన్నాళ్ళకు కనిపించావు? బాగున్నావా? నన్నుగుర్తుపట్టావా? పది సంవత్సరాలయినట్టుంది నిన్ను చూచి" అన్నది.

అప్పటికి గుర్తుకొచ్చింది నాకు ఆవిడ పుష్ప అని అప్పట్లో ఆమెను నేను 'పుష్పాజీ' అనిపిలిచే వాణ్ణని.

"శ్రీనూ! వీరు మావారు. విశ్వం ఎమ్.ఎస్. జనరల్ హాస్పిటల్లో వర్కు చేస్తున్నారు. వీడు మా పుత్రుడు. వంశీకృష్ణ" అంటూ ప్రకనున్న పిల్లవాడ్ని చూపించింది.

"ఇతడు తమ్ముడు శ్రీనూ కాలేజీరోజుల్లో నాజూనియర్" అంటూ వాళ్ళాయనకు నన్ను పరిచయం జేసింది పుష్పాజీ.

వారికి నమస్కారం చేశాను. వారుగూడా ప్రతిగా నమస్కారం చేస్తూ నిండుగా నవ్వారు.

"శ్రీనూ! ఇప్పుడెక్కడుంటున్నావు? అప్పట్నుంచీ నీవిషయాలేవీ తెలియవు నాకు. ఇంతకూ పెళ్ళయిందా? పిల్లలెందరు?" అంటూ గుక్కతిప్పుకోకుండా అడిగింది.

"ఇక్కడే నెల్లూరులో పనిచేస్తున్నాను. పెళ్ళయింది. ఇద్దరు పిల్లలు నాకొక్కొడుకు, మా ఆవిడ కొక కూతురు" అన్నాను.

పుష్పాజీ కిసుక్కునవ్వింది. ఆయన గూడా నవ్వాడు.

"భార్య చదువుకున్నదేనా?" నవ్వాపుకొని అడిగింది.

"మీఅంత ఎక్కువగా చదువలేదు. ఏదో లెటర్లు రాయగలదు. తెలుగు వీక్లీలు చదవగలదు. అయినా చదివిన వాళ్ళనే చేసుకోవాలంటే అందరికీ కుదరొద్దూ. హృదయమంటూ మంచిదొకటుంటే యెవరైనా ఒకటే వాళ్ళు ఒరగబెట్టేదేమిటి? వీళ్ళు పెట్టందేమిటి?" అన్నాను.

"బాగా చెప్పారు" అన్నాడు డాక్టర్.

పుష్పముఖం మాత్రం ముందున్నంత తేటగా కనుపించలేదు.

అంతలో వాళ్ళబ్బాయి "అమ్మా! యెవరే యీ మామయ్య?" అంటూ మధ్యలో కొచ్చాడు.

"మీ మామయ్యేరా! పాత మామయ్యేగాని కొత్తగా కనిపించాడు" అన్నది పుష్పాజీ.

ఆ బాబునెత్తుకొని కాళ్ళమీద కూర్చోబెట్టుకున్నాను.

"ఏరా బాబూ! ఏం చదుతున్నావ్?"

"థర్డ్ క్లాస్—"

"కాన్వెంట్‌లోనా"

"అవును"

ఇంతలో గూడూరు స్టేషనొచ్చింది. అక్కడ బండి చాలాసేపుంటుంది గదా అని "డాక్టరు గారూ! దిగివస్తాము రండి" అనిలేచాను. వారు నావెంట నడిచారు. టీస్టాల్లో టీ త్రాగి సిగరెట్ ఆఫర్ చేశాను. తీసుకొన్నారు. వాళ్ళ బాబు కోసమని ఒకబిస్కట్ పాకెట్ కొన్నాను పుష్పాజీ కిస్తామని రెండు యాపిల్స్ కొన్నాను.

కొంచెంసేపు అక్కడే నిలబడ్డాము సిగరెట్ పీలుస్తూ ఇంతలో డాక్టర్‌గారు "మద్రాసులో మీకెవరైనా బంధువులున్నారా!" అని అడిగారు.

లేరండి ఆఫీసు పనిమీద పోతున్నాను లాడ్జింగ్‌లో వుంటాను అన్నాను.

ఎందుకండీ! మా యింటికిరండి అనవసరంగా హోటల్లో డబ్బులు తగలెయ్యడ మెందుకు? అన్నాడాయన.

థాంక్స్, ప్రయత్నిస్తాను కాని రాకపోతే మాత్రం యేమీ అనుకోకండి. ఈసారి వచ్చినపుడు తప్పకుండా వస్తాను. నెల్లో రెండు, మూడుసార్లన్నా వస్తుంటాను. ఇన్నిరోజులుగా మీ రిక్కడున్నారనే తెలియదు.

గార్డ్ విజిల్ వూదాడు.

మేము కంపార్ట్‌మెంటులోకి పోయాము.

బాబుకు బిస్కట్లపాకెట్టిచ్చాను.

పుష్పాజీకి యాపిల్సిచ్చాను.

"ఎందుకు తమ్ముడూ యివన్నీ!" అన్నది పుష్పాజీ చదువుకొనే రోజుల్లోగూడా నన్ను తమ్ముడూ అనే పిలిచేది.

ఇంకో పదినిముషాలు పెద్దగా మాట్లాడుకోక పోయినా వాళ్ళ బాబుతో అవీయివీ చెప్పించింది పుష్పాజీ.

తరువాత అడిగింది పుష్ప "అప్పట్లో నీరూములో యింకో అబ్బాయి వుండేవాడే 'మధు' అనుకుంటాను. అతడిప్పుడెక్కడున్నాడు?" అని.

మధు నాకు యెప్పుడూగుర్తే నాప్రాణ మిత్రుడు అయినా "అతడా! అవును వుండేవాడు అతడ్ని నేను మర్చిపోయాను నీవు గుర్తు చేసేదాకా మనసులోలేడు పాపం! అతడొక అమ్మాయివలలో పడి చెడిపోయాడు" అన్నాను.

"ఏదైనా లవ్ కేసా?" అన్నారు డాక్టర్‌గారు ఉత్సుకతతో.

"అవునండీ! వాడు చాలా మంచివాడు చాలా తెలివైనవాడు గూడా. అప్పట్లలో మారూము ప్రక్కయింటిలో ఒకమ్మాయివుండేది. ఆవిడ వాడు క్లాస్‌మేట్స్. వాళ్ళిద్దరూ ప్రేమాయణం సాగించారు. సామాన్యంగా వాడ్నెవరైనా ప్రేమించేయా లనుకునేట్టుండే వాడు. అందగాడు అన్నీవున్నవాడు ఆ అమ్మాయి మాత్రం యేం మాట్లాడేదో యేమోగాని వాడు మాత్రం పూర్తిగా ఆమెవలలోపడి పోయాడు, ఆమె ఎలా చెబితే అలానడిచేవాడు.

సిగరెట్లు మానెయ్యమంటే మానేశాడు.

సినిమాకు పోదామంటే పోయేవాడు.

గడ్డితినమంటే తినేవాడు.

వీడి వూపిరి ఆమె చేతిలో వుందా అనిపించేదినాకు.

రానురాను చదువు సన్నగిల్లిపోయింది. విద్యార్థినన్న విషయమే మరచిపోయి ప్రేమార్థి అయ్యాడు. ఒకసారి నేను 'ఇది నీకు తగదంటే' "లేదురా! ఆమెను చూడకుండా నేను ఒక్కక్షణం గూడావుండలేను, ఇక చదవలేను. అయినా నాకు చదువు లేకపోతేపోయె కావలసినంత ఆస్తివుంది. ఆవిడ్ని పెళ్ళిజేసుకొని జంటగా సుఖంగా బ్రతకాలనివుంది" అనేవాడు పిచ్చిగా అప్పటికే వాళ్ళు శరీర భాగస్వాములయ్యారు. అందువలన వాడు మరీమైకంలో పడిపోయాడు.

"మరైతే ఆలస్య మెందుకు? తొందరగా పెళ్ళిజేసుకుంటేపోలా యిప్పటికే కాలేజి అంతా గోలగావుంది." అన్నాను.

"ఈ పరీక్షలైనాక చేసుకుందా మందిరా" అన్నాడు వాడు. సరే గాబోలు ననుకున్నాను. పరీక్షలయ్యాక నేను మావూరు పోయాను. వాడు మాత్రం ఆమెకోసమని అక్కడే వుండి పోయాడు.

కాని యింకోనెలలోనే ఆవిడవీడికి చెప్పాపెట్టకుండా యెవరో యింజనీర్నో, డాక్టర్నో చేసుకున్నదిట. అందుకు ఆ అమ్మాయితరపు పెద్దవాళ్ళ బలవంతాలు లాంటిది కూడాయేవీలేవుట. ఆరోజునుంచి వాడు పిచ్చివాడై తిరుగుతున్నాడు. వైజాగ్‌లో గూడా చేర్పించారు. ఫలితంలేక పోయింది. ఒక్కగానొక్క బిడ్డని పిచ్చివాడ్నిగా చూచి బావురు మంటూరు తల్లిదండ్రులు." అని టూకీగా చెప్పాను వాడి కథను.

"ప్రేమకు పర్యవసానం అదేనండీ! స్త్రీ రెండువైపులా పదునున్న కత్తిలాంటిది. మగవాడ్ని బాగుచెయ్యనూగలదు చెడగొట్టనూ గలదు. అయినా ఆ అమ్మాయి నిజస్వరూపం అర్థంజేసుకోకుండా అంత పిచ్చిగా యెట్లా నమ్మాడో" అన్నాడు విశ్వం.

"వాడు మాత్రం యేం చేస్తాడు అప్పుడలా నటించేదావిడ."

"ఇంతకూ ఆమెను చేసుకున్న ప్రబుద్ధుడెవడో మహా దురదృష్టవంతుడు. పెళ్ళయ్యాక కూడా అలా చేయదని నమ్మకమేమిటి" అంటూ చిన్నగా నవ్వాడు డాక్టర్ విశ్వం.

ఇంక నాకేమీ చెప్పాలనిపించలేదు. ఆ ప్రబుద్ధుడవు, దురదృష్టవంతుడవు నువ్వేనని నేనెలాచెప్పగలను?

# ఓరి దేవుడా!

★

రచన :

* శ్రీ విల్లూరి వెంకటరమణమూర్తి. *

---

ఆరోజే అందరికీ జీతాలందే రోజు. అప్పుల వాళ్ళు ఇంటికి వచ్చేరోజు. రామారావుకి సంతోషకరమైన రోజు. సరదాగా వుండేరోజు ఎప్పటిలా కాకుండా ఉదయం ఎనిమిది గంటలకే తయారై భార్యామణిగారిచ్చిన టిఫిన్ బాక్సు కాకుండా విషెస్ లు కూడా అందుకొని సైకిల్ లేకపోవడం మూలాన నడిచే బయలుదేరాడు. ఈ ఉద్యోగంలో చేరినప్పటి నుండీ నడచి వెళ్ళడం అలవాటు రామారావుకి. ఈ వేళ్టితో ఈ బాధ తప్పుతుంది లే అనుకున్నాడు మనసులో. ఎందుకలనంటే సైకిల్ కొనబోతున్నాడు కదా మరి!

సైకిల్ షాప్‌కు వెళ్ళి అట్లాస్ సైకిల్ ఎంత రేట్లో వుందో చెప్తారా! అని అడిగాడు రామారావు. ఆ! రండి! కూర్చోండి అని కుర్చీ చూపించాడు షాపాయన. రామారావు కుర్చీలో కూర్చొని వచ్చిపోయే వాళ్ళను చూస్తున్నాడు బిగింపు చార్జీలతో సహా మూడువందల తొంబై రూపాయలండీ ఇప్పుడు ఆర్డరు ఇస్తే పార్టులన్నీ బిగించి సాయంత్రానికి ఇస్తామండి! అన్నాడు షాపాయన.

అలాగే చేయండి! ఇదిగో డబ్బులు లెక్క పెట్టండి. సాయంత్రం వచ్చి సైకిల్ తీసుకొని వెళతాను. అంటూ ఆఫీసుకు బయలుదేరాడు రామారావు. ఆరోజు ఆఫీసులో వాళ్ళంతా చాలా హడావుడిగా వున్నారు. జీతాలొచ్చే రోజుకదా మరీ! ఆరోజు రామారావు జీతం తీసుకొని పని వేగంగా ముగించుకొని ఆఫీసు నుండి బయటపడి కాస్త గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు. రోజూ కాలినడకన ఆఫీసుకు నడవాలంటే కాళ్ళనొప్పులు, నొప్పులు తగ్గటానికి మాత్రలు, దానికి తోడు కాళ్ళు నొక్కమని భార్యను ఇబ్బంది పెట్టడం. పోనీ రిక్షామీద వెళ్లాలంటే కనీసము ఒక ప్రక్క వెళ్ళటానికే రూపాయకు తక్కువ రానంటారు. ఇలాంటి చిక్కులన్నీ వుండటం వల్ల టైపిస్ట్ ఉద్యోగంలో చేరిన నాటి నుండీ మిగిల్చిన నాలుగువందల రూపాయలతో ఒక సైకిలు కొందామని నిర్ణయించి, సైకిల్‌కు ఆర్డరిచ్చాడు.

సైకిల్ షాప్‌కు వెళ్ళి తన సైకిలును ఒకసారి చూచుకొని తనే మురిసి పోయాడు రామారావు. తన జేబునుండి రెండు పాయలు తీసి అక్కడ పని చేస్తున్న కుర్రవాళ్ళకు ఇచ్చి సైకిలుతీసుకొని నడిపిస్తూ నడిచాడు రామారావు.

రామారావుకు ఆకలిగా వున్నట్టయింది. పాపం! మధ్యాహ్నం భోజనమా? పాడా? కాకపోయినా క్రొత్త నెల మొదటి రోజు కదా మరి! సైకిల్ బయటపెట్టి లాక్ చేసి హోటల్

---

పుష్ప యెలా వుందోనని ప్రక్కకి చూశాను. ఆవిడ అటువైపు తిరిగి కళ్ళు వత్తుకుంటుంది.

సెంట్రల్లో రైలు ఆగింది. "వస్తానండీ!" అంటూ లేచాను.

"ఏరాబాబూ! వస్తాను పుష్పాజీ! వస్తాను" అన్నాను ఆమెవైపు తిరిగి ఆమె నావైపు తిరిగి చూచింది కళ్ళు చింత నిప్పుల్లా వున్నాయి.

విశ్వం "ఏమిటలావున్నాయి కళ్ళు?" అన్నాడు.

"విండో ప్రక్కన కూర్చోవడాన బొగ్గురవ్వలు కంటులో పడ్డాయి" అంటూ కళ్ళుతుడుచుకుంది.

"వస్తానండీ!" అంటూ గబగబా ప్లాట్‌ఫారం మీదకు దిగాను.